ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
సోమవారం 18, మే 2026 www.prajajyothinews.com పేజీలు :10

## నేతన్నలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- చేనేత సంఘాల ఋణ మాఫీలకు కృషి
- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- ఘనంగా పద్మశాలి సంఘం ఆత్మీయ సమ్మేళనం






ఎఫ్ సెట్ -2026 ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేశారు. ఆదివారం ప్రకటించిన ఇంజనీరింగ్, అగ్రికల్చర్ మరియు ఫార్మసీ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి సంస్థ ప్రతిష్టను మరింత పెంచారు.అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో డి. రిత్విక్ 11వ ర్యాంకు సాధించగా, ఇంజనీరింగ్ విభాగంలో పి. చరణ్ 22వ ర్యాంకు సాధించి సత్తా చాటాడు. సి.హెచ్. లక్ష్మీహసిని 74వ ర్యాంకు, నిదా 157వ ర్యాంకు, పి. అక్షయ 251వ ర్యాంకు, ఎల్. అర్యన్ రావు 252వ ర్యాంకు, మహ్మద్ హుసేన్ 272వ ర్యాంకు, వి. రుచిత 293వ ర్యాంకులతో పాటు పలువురు విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు.ఈ ఫలితాల్లో 32 మంది విద్యార్థులు 1,000 లోపు ర్యాంకులు సాధించడం విశేషం.అలాగే 57 మంది 2,000 లోపు, 88 మంది 3,000 లోపు, 127 మంది 4,000 లోపు, 169 మంది విద్యార్థులు 5,000 లోపు ర్యాంకులు సాధించి

వివరాల2లో..

## ఎఫ్ సెట్-2026లో అల్ఫోర్స్..

# చారిత్రాత్మక విజయం

కరీంనగర్ టౌన్ , మే 17 (ప్రజాజ్యోతి ) ఎఫ్ సెట్ -2026 ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేశారు. ఆదివారం ప్రకటించిన ఇంజనీరింగ్, అగ్రికల్చర్ మరియు ఫార్మసీ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి సంస్థ ప్రతిష్టను మరింత పెంచారు.అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో డి. రిత్విక్ 11వ ర్యాంకు సాధించగా, ఇంజనీరింగ్ విభాగంలో పి. చరణ్ 22వ ర్యాంకు సాధించి సత్తా చాటాడు. సి.హెచ్. లక్ష్మీహసిని 74వ ర్యాంకు, నిదా 157వ ర్యాంకు, పి. అక్షయ 251వ ర్యాంకు, ఎల్. అర్యన్ రావు 252వ ర్యాంకు, మహ్మద్ హుసేన్ 272వ ర్యాంకు, వి. రుచిత 293వ ర్యాంకులతో పాటు పలువురు విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు.ఈ ఫలితాల్లో 32 మంది విద్యార్థులు 1,000 లోపు ర్యాంకులు సాధించడం విశేషం. అలాగే 57 మంది 2,000 లోపు, 88 మంది 3,000 లోపు, 127 మంది 4,000 లోపు, 169 మంది విద్యార్థులు 5,000 లోపు ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ విద్యా ప్రమాణాలను మరోసారి నిరూపించారు.ఇటీవల ప్రకటించిన ఐ ఐ టి మెయిన్స్ ఫలితాల్లో కూడా అల్ఫోర్స్ విద్యార్థులు విశేష ఫలితాలు సాధించారని, 450 మంది విద్యార్థులు ఐ ఐ టి అడ్వాన్స్ కు అ-ర్హత సాధించడం హర్షనీయమని . అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి తెలిపారు.పటిష్ట ప్రణాళిక, నాణ్యమైన




## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్

- ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ముందుకు..
- ప్రజల విశ్వాసానికి అనుగుణంగా అభివృద్ధి..
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



బుగ్గారం మే 17 (ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్ర ప్రజలు మార్పు కోరి ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఎండని సైతం లెక్కచే యని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

జిల్లా అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయి పర్యటనలు, పర్యవేక్షణ

ఇప్పటి దాకా 16,511 మంది రైతుల నుంచి 1,33,125 మెట్రిక్ టన్నుల సేకరణ

దాదాపు 44 శాతం సేకరణ లక్ష్యం పూర్తి

రైతులకు రూ.188 కోట్ల 37 లక్షలు చెల్లింపు



వివరాలు3లో..

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం...

**జగిత్యాల రూరల్, మే 17,(ప్రజాజ్యోతి).** 33 కేవీ గొల్లపల్లి ఫీడర్‌లో లక్ష్మీపూర్ సబ్‌స్టేషన్‌కు సంబంధించిన ఇన్ అండ్ ఔట్ లైన్ పనుల కారణంగా సోమవారం (18-05-2026) విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు ఏఏఈ బి. సుందర్ తెలిపారు. ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటల వరకు, అలాగే సాయంత్రం 5:30 గంటల నుండి 6:30 గంటల వరకు విద్యుత్ సంఫరా నిలిపివేయబడుతుందని పేర్కొన్నారు. లక్ష్మీపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మీపూర్, జాబితాపూర్, తిమ్మాపూర్, ధర్మారం గ్రామాలతో పాటు ఎక్స్‌ప్రెస్ ఫీడర్‌కు కూడా ఈ అంతరాయం వర్తిస్తుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి శాఖ అధికారులకు సహకరించాలని ఏఏఈ బి. సుందర్ విజ్ఞప్తి చేశారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్

- ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ముందుకు..
- ప్రజల విశ్వాసానికి అనుగుణంగా అభివృద్ధి..
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**బుగ్గారం మే 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రజలు మార్పు కోరి ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఎండని సైతం లెక్కచేయని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుగ్గారం మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని మంత్రి వివరించారు. సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతుందని మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని మంత్రి తెలిపారు. బుగ్గారం మండలం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి వివరించారు. ఇందులో భాగంగా చిన్నాపూర్ గ్రామంలో రూ. 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. గ్రామంలో మహిళా సంఘాల కొరకు ఇప్పటికే వివో భవనానికి శంకుస్థాపన చేసినట్లు మంత్రి తెలిపారు. మండల కేంద్రంలోని సాంబశివుని ఆలయం వద్ద రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి మంత్రి శంకుస్థాపన చేశారు. వచ్చే శివరాత్రి లోపు కళ్యాణ మండప పనులు పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. బుగ్గారం జిల్లా పరిషత్ పాఠశాలలో రూ 20 లక్షలతో చేపట్టిన గ్రంథాలయ నూతన భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. యశ్వంత రావు పేట గ్రామంలో రూ. 37.45 లక్షలతో యశ్వంతరావు పేట పెద్ద చెరువు నుండి బొల్లి చెరువు ప్రాజెక్టు వెలుగొండ వరకు సాగునీటి కాలువ అత్యవసర పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. యశ్వంతరావు పేట ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. బుగ్గారం మండలం శేకల్ల గ్రామంలో రూ 16.10 లక్షలతో చేపట్టిన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, రూ. 10 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్, మాజీ మండల అధ్యక్షులు వేముల సుభాష్, గ్రామ సర్పంచ్ రాజవ్వ రాజయ్య, ఉప సర్పంచ్ జంగల్ లావణ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఎఫ్ సెట్ లో-2026 అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం




**కరీంనగర్ టౌన్ , మే 17 (ప్రజాజ్యోతి )** ఎఫ్ సెట్ -2026 ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేశారు. ఆదివారం ప్రకటించిన ఇంజనీరింగ్, అగ్రికల్చర్ మరియు ఫార్మసీ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి సంస్థ ప్రతిష్టను మరింత పెంచారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో డి. రిత్విక్ 11వ ర్యాంకు సాధించగా, ఇంజనీరింగ్ విభాగంలో పి. చరణ్ 22వ ర్యాంకు సాధించి సత్తా చాటాడు. సి. హెచ్. లక్ష్మీహసిని 74వ ర్యాంకు, నిదా 157వ ర్యాంకు, పి. అక్షయ 251వ ర్యాంకు, ఎల్. అర్యన్ రావు 252వ ర్యాంకు, మహ్మద్ హూసేన్ 272వ ర్యాంకు, వి. రుచిత 293వ ర్యాంకులతో పాటు పలువురు విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఈ ఫలితాల్లో 32 మంది విద్యార్థులు 1,000 లోపు ర్యాంకులు సాధించడం విశేషం. అలాగే 57 మంది 2,000 లోపు, 88 మంది 3,000 లోపు, 127 మంది 4,000 లోపు, 169 మంది విద్యార్థులు 5,000 లోపు ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ విద్యా ప్రమాణాలను మరోసారి నిరూపించారు. ఇటీవల ప్రకటించిన ఐ ఐ టి మెయిన్స్ ఫలితాల్లో కూడా అల్ఫోర్స్ విద్యార్థులు విశేష ఫలితాలు సాధించారని, 450 మంది విద్యార్థులు ఐ ఐ టి అడ్వాన్స్ కు అర్హత సాధించడం హర్షనీయమని . అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి తెలిపారు. పటిష్ట ప్రణాళిక, నాణ్యమైన బోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. రాబోయే ఐ ఐ టి అడ్వాన్స్, నీట్ ఫలితాల్లో కూడా అల్ఫోర్స్










విద్యార్థులు అత్యున్నత ర్యాంకులు సాధిస్తారని పేర్కొన్నారు . ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు అధ్యాపక బృందాన్ని నరేందర్ రెడ్డి అభినందించారు.

# కేజీబీవీ విద్యార్థినులకు ఘన సన్మానం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**బీర్‌పూర్, మే 17 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన జిల్లా, మండల స్థాయి ప్రతిభ పురస్కారాల కార్యక్రమంలో పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు వైష్ణవి,విశ్వత మండల ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించి పాఠశాల కీర్తిని చాటారు. రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థినులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ కస్తూరిబా విద్యాలయాల్లో నాణ్యమైన విద్య అందుతోందని, ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని కొనియాడారు. విద్యతోనే సమాజ వికాసం సాధ్యమని నమ్మిన ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషణను దృష్టిలో ఉంచుకుని వచ్చే విద్యా సంవత్సరం నుండి పాఠశాలల్లో ఉదయం అల్పాహారం (బ్రేక్‌ఫాస్ట్) పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఈ వేదికగా వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి, జీసీడీఓ, మండల విద్యాధికారి, కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారి వీణ, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐలాపూర్ గ్రామాన్ని సందర్శించిన కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ

**కోరుట్ల, మే 17 ప్రజాజ్యోతి** ఇటివల నూతనంగా బాధ్యతలు చేపట్టిన కోరుట్ల సీఐ కె. లక్ష్మీనారాయణ విలేజ్ విసిటింగ్ లో భాగంగా ఆదివారం కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామాన్ని సందర్శించి, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ మధ్యకాలంలో జరుగుతున్న సైబర్ క్రైమ్స్ గురించి, మాదక ద్రవ్యాల వినియోగం, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి వివరించారు. గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు, వాటి ఆవశ్యకతను తెలియజేశారు. గ్రామస్తులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి, గ్రామ సర్పంచ్ ద్యావనపల్లి రామకృష్ణ, గ్రామ సభ్యులు పాల్గొన్నారు.



## యువజన, క్రీడా వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ




రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే -17 (ప్రజాజ్యోతి) ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈ నెల 18వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఇందులో భాగంగా 18వ తేదీన సోమవారం జిల్లాస్థాయిలో ఉదయం ఏడు గంటలకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు 2కే రన్ ప్రోగ్రాం జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఏ రాందాసు ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. వివిధ పాఠశాలల, కళాశాలల బాల బాలికలు, యువత, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ కోచ్ లు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, క్రీడా అసోసియేషన్ సభ్యులు, ప్రెసిడెంట్లు తరలివచ్చి విజయవంతం చేయాలని రాందాస్ కోరారు. అలాగే ఈ నెల 23వ తేదీన సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో నిర్వహించనున్న జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్కరించారు.

## అన్నదానంతో పాటు వాటర్ బాటిల్స్ పంపిణీ



వేములవాడ,మే,17:ప్రజాజ్యోతి. మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1853 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద 50 మంది అన్నార్తులకు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు పుట్టినరోజు పెళ్ళిరోజు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూట అన్నదానం చేయలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు 92469 39388 కు సంప్రదించాలని ట్రస్టు నిర్వా హకులు మధు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ నాగుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## వరి కొనుగోలులో రైతులకు ఇబ్బందులు ఉండకూడదు.

– పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



కాల్వ శ్రీరాంపూర్ మే 17 (ప్రజా జ్యోతి)వరి కొను గోలులో. రైతులకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా. తగు జాగ్రత్తలు తీసు కోవాలని. సంబంధిత జిల్లా అధికారుల కు సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం. మడిపల్లి కాలనీ లో గల. వరి కొనుగోలు కేం ద్రాలను .ఆయన పరిశీలించారు. మంగపేట గ్రామంలో గల రైస్ మిల్లును పరిశీలించారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందు లు ఉన్న. తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈయన వెంట. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్. పౌర సరఫరాల శాఖ అధికారులు రవీందర్ .రాజిరెడ్డి. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. సింగిల్విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి. సర్పంచ్ బంగారు రమేష్. వైస్ చైర్మన్ రాజమల్లు . ఉపసర్పంచుల పోరం మండల అధ్యక్షుడు గోలి సుధాకర్. మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. డైరెక్టర్లు. తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

జిల్లా అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయి పర్యటనలు, పర్యవేక్షణ
ఇప్పటి దాకా 16,511 మంది రైతుల నుంచి 1,33,125 మెట్రిక్ టన్నుల సేకరణ
దాదాపు 44 శాతం సేకరణ లక్ష్యం పూర్తి
రైతులకు రూ.188 కోట్ల 37 లక్షలు చెల్లింపు
వాహనాల కొరత అధిగమించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు
కొనుగోళ్లు, తరలింపు, అన్ లోడింగ్ పర్యవేక్షణకు అధికారుల నియామకం





రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే 17 (ప్రజాజ్యోతి) జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుంది. ఇప్పటి దాకా 1,33,125 లక్షల మెట్రిక్ టన్నుల సేకరించగా, 44 శాతం పూర్తి అయింది. ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారి, కొనుగోలు కేంద్రాలకు, మిల్లులకు, గోడౌన్లకు ప్రత్యేక అధికారులను నియమించి.. కొనుగోళ్లు, తరలింపు, అన్ లోడింగ్ సాఫీగా ముందుకు సాగేలా పక్కా ప్రణాళిక ప్రకారం అధికార యంత్రాంగం ముందుకు సాగుతున్నది. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఐకేపీ, ప్యాక్స్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 236 కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించడానికి, రైతులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ క్రమం తప్పకుండా పరిశీలిస్తూ.. ప్రక్రియ సజావుగా సాగేలా చూస్తున్నారు. అధికారులు, సిబ్బందికి సలహాలు, సూచనలు అందిస్తున్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులతో పాటు, జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఇతర సిబ్బంది తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, క్షేత్ర స్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచనలు చేస్తూ, కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం అయ్యేలా దృష్టి సారిస్తున్నారు. ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నారు.

**వాహనాలు అందుబాటులో ఉండేలా.**

రైతుల నుంచి తూకం వేసి సేకరించిన ధాన్యం మిల్లులకు తరలించేందుకు వాహనాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేస్తున్నారు. ఈసారి ధాన్యం తరలింపులో లారీలు, వ్యాన్లు, ట్రాక్టర్లకు అనుమతి ఇచ్చి.. ధాన్యం తరలింపులో ఇబ్బందులు రాకుండా చూస్తున్నారు.

**ధాన్యం నిల్వలో ఇబ్బందులు దూరం చేసేందుకు..**

ధాన్యం నిల్వలో ఇబ్బందులు దూరం చేసేందుకు జిల్లాలోని మార్కెట్ యార్డ్ గోదాములు, అపరల్ పార్క్ కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అక్కడ ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల కొరత లేకుండా చూస్తూ.. వారికి ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం సౌకర్యాలు కల్పిస్తున్నది.

**ఇప్పటికే 44 శాతం పూర్తి..**

జిల్లాలో ఈ సీజన్లో దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం కాగా, ఇప్పటిదాకా 16,511 మంది రైతుల నుంచి 1,33,125 మెట్రిక్ టన్నులు సేకరించారు. దాదాపు 44 శాతం సేకరణ లక్ష్యం పూర్తి అయింది. రైతులకు ఇబ్బందులు కలగకుండా రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేస్తున్నారు. ఇప్పటిదాకా రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ. 188 కోట్ల 37 లక్షలు జమ చేశారు.

## బీపీ... అదుపులో ఉంటేనే హ్యాపీ...

– మెడికవర్ వైద్యులు




కరీంనగర్ టౌన్, మే 17 (ప్రజాజ్యోతి ) హైపర్‌టెన్షన్ (బీపీ)ని అదుపులో ఉంచుకుంటే ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం ఉండదని మెడికవర్ వైద్యులు సూచించారు. వరల్డ్ హైపర్‌టెన్షన్ డే సందర్భంగా కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో కరీంనగర్ వెటర్నరీ కళాశాల మైదానంలో వాకర్స్ కోసం ప్రత్యేక హెల్త్ టాక్ నిర్వహించారు. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు, అనెస్థీషియా నిపుణుడు డాక్టర్ వినయ్, క్రిటికల్ కేర్ వైద్యుడు డాక్టర్ ఉపేందర్ రెడ్డి పాల్గొని అధిక రక్తపోటు (బీపీ) వల్ల కలిగే ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాట్లాడుతూ... బీపీని “సైలెంట్ కిల్లర్”గా అభివర్ణించారు. చాలా మందికి బీపీ ఉన్న విషయం తెలియకపోవడం వల్ల గుండె, మెదడు, కిడ్నీలపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని హెచ్చరించారు. రెగ్యులర్‌గా బీపీ చెక్ చేసుకోవడం ద్వారా సమస్యను ముందుగానే గుర్తించి అదుపులో ఉంచుకోవచ్చన్నారు. రోజువారీ జీవితంలో ఫిజికల్ ఆక్టివిటీ, మంచి నిద్ర, ఇంట్లో తయారైన ఆహారం తీసుకోవడం వంటి అలవాట్లు బీపీ నియంత్రణకు దోహదపడతాయని తెలిపారు. రోజుకు ఐదు గ్రాములకంటే ఎక్కువ ఉప్పు తీసుకోవద్దని సూచించారు. ప్రతి మూడు, నాలుగు నెలలకు ఒకసారి బీపీ పరీక్ష చేయించుకోవాలని, 140 దాటితే తప్పనిసరిగా వైద్యుల సూచనలు పాటించాలని పేర్కొన్నారు. అలాగే ఒత్తిడిని తగ్గించుకోవడం, ప్రకృతికి దగ్గరగా జీవించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ద్వారా కూడా బీపీని నియంత్రించవచ్చన్నారు. కిడ్నీ సమస్యలున్న వారిలో బీపీ పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. అవసరమైతే మాత్రమే మందులు వాడాలని, ప్రతి ఒక్కరూ జీవితాంతం బీపీ మందులపై ఆధారపడాల్సిన అవసరం లేదని వైద్యులు వివరించారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన హెల్త్‌టాక్‌లో 21వ డివిజన్ కార్పొరేటర్ వరాల నర్సింగం, కాంగ్రెస్ పార్టీ టౌన్ జనరల్ సెక్రటరీ శ్రీధర్‌రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి భూంరెడ్డి, కోశాధికారి రాంనాథం, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, చంద్రశేఖర్, సంతోష్, మనోజ్, హరీష్, హెచ్ఆర్ మేనేజర్ ఈశ్వర్, నర్సింగ్ సూపరింటెండెంట్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక హక్కులను కాల రాస్తున్న మోడీ సర్కార్

**– సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**



కరీంనగర్ టౌన్, మే 17( ప్రజాజ్యోతి ) దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ రాజ్యాంగబద్ధ సంస్థలను ఒక్కొక్కటిగా నిర్వీర్యం చేస్తూ, తమ జేబు సంస్థలుగా తయారు చేస్తూ, ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ ఈ దేశాన్ని నియంతృత్వం వైపు మోడీ సర్కార్ తీసుకెళ్తుందని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. ఆదివారం రోజున సిపిఎం జిల్లా కార్యాలయం ముకుంద లాల్ మిశ్రా భవన్లో కామ్రేడ్ గుడికందుల సత్యం అధ్యక్షతన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా "భారత రాజ్యాంగం– ఎదుర్కొంటున్న సవాళ్లు" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించే గొంతులను నొక్కుతూ రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ,సంపన్న వర్గాల కొమ్ముకాస్తూ, దేశ సంపదను అదానీ, అంబానీ లాంటి బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారన్నారు. ఎలాంటి సంప్రదింపు లేకుండా ప్రత్యేక సమగ్ర సవరణ తెచ్చారని, ఇది ఏకపక్ష నిర్ణయం అన్నారు. పౌరసత్వానికి సంబంధించిన దరఖాస్తులు, డాక్యుమెంటరీ ఆధారాలు అవసరం అవుతాయని పేదవారు ఎక్కడినుండి తీసుకొస్తారు అని ప్రశ్నించారు. బీహార్ రాష్ట్రంలో 65 లక్షల ఓట్లు, బెంగాల్ రాష్ట్రంలో 70 లక్షల ఓట్లు తొలగించారన్నారు. ఎలక్షన్ కమిషన్ బిజెపి పార్టీకి ఏజెంట్ గా పని చేస్తుందన్నారు. రాజ్యాంగ పరిధిని దాటి జోక్యం చేసుకుంటుంది అన్నారు. ఈడి, సిబిఐ, ఐటి, ఎలక్షన్ కమిషన్ లాంటి రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రశ్నించే మేధావులపై, ప్రతిపక్ష పార్టీల నాయకులపై అడ్డగోలుగా కేసులు నమోదు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 సమానత్వపు హక్కు, ఆర్టికల్ 19 భావ ప్రకటన స్వేచ్ఛ, ఆర్టికల్ 21 జీవించే హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. సామాన్యులకు రాజ్యాంగ ఫలాలు దక్కడం లేదని, అన్నారు. ఒక శాతం మంది చేతిలోనే 50 శాతం సంపద పోగుపడిందన్నారు. దేశంలో దారిద్ర రేఖకు దిగువ 45 కోట్ల మంది ఉన్నారని అన్నారు. బిజెపి పాలనలో ఆర్థిక,రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అసమానతలు పెరిగిపోయాయి అన్నారు. రాజ్యాంగాన్ని వ్యతిరేకించే వాళ్లే ఇప్పుడు రాజ్యమేలుతున్నారని విమర్శించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడం ద్వారా ప్రజల మధ్య విభజన తీసుకువచ్చి తమ స్వార్ధ రాజకీయాలకు వాడుకుంటున్నారన్నారు. బిజెపి హయంలో దళితులపై దాడులు పెరిగిపోయాయి అన్నారు, క్రిస్టియన్ల పై మైనార్టీలపై పెద్ద ఎత్తున దాడి జరుగుతుందన్నారు. రైతు, కార్మిక, వ్యవసాయ కూలీలు, మరియు పేద మధ్య ప్రజలపై పన్నుల భారం మోపుతుందన్నారు. దేశంలో రోజురోజుకు ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయన్నారు. ఒకపక్క దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు తగ్గాయని దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక కొత్తగా పరిశ్రమలు సృష్టించకపోగా ప్రభుత్వ రంగ సంస్థలన్నీ నిర్వీర్యం చేస్తూ కారు చౌకగా పెట్టుబడిదారులకు, బడా పారిశ్రామిక వేత్తలకు దోచిపెడుతుందన్నారు. మతం వ్యక్తిగత విశ్వాసం అయినప్పటికీ దానిని రాజకీయాలకు పులిమి బీజేపీ లబ్ది పొందుతుందని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతాంగ పోరాటంతో దిగివచ్చిన మోడీ ప్రభుత్వం మళ్లీ ఇప్పుడు దొడ్డిదారిన అవే చట్టాలను అమలు చేసేందుకు పూనుకుంటుందని అన్నారు. స్వాతంత్రానికి పూర్వం సాధించుకున్న కొన్ని కార్మిక చట్టాలు స్వాతంత్రం వచ్చాక కార్మికుల పోరాటాలతో సాధించుకున్న చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా తెచ్చిందని, పని గంటలు పెంచుతూ, ఉద్యోగ భద్రత లేకుండా చేస్తూ, కార్మికులను మరింత బానిసత్వంలోకి నెట్టే విధంగా, పెట్టుబడిదారులకు అనుకూలంగా, వారి లాభార్జన ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పెట్టుబడి దారీ ప్రయోజనాలు ముందుకు సాగాలంటే హక్కులు చట్టాలు, పోరాటాలు సమ్మెలు ఆటంకంగా ఉండకూడదని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోళ్లు ఇతర చట్టాలు, సవరణలు తీసుకువచ్చిందన్నారు. మోడీ ప్రభుత్వం ఎమర్జెన్సీ కాలాన్ని మరిపిస్తుందన్నారు. ఈనాటి అప్రకటిత ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా బిజెపి నియంతృత నయా ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. దేశ సమైక్యత కోసం లౌకిక శక్తులు ఐక్యం కావాలని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూనే, రాజ్యాంగ బద్ధ సంస్థల స్వతంత్రను కాపాడాలన్నారు. ఈ సెమినార్ లో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకట్ రెడ్డి, గిట్ల ముకుంద రెడ్డి, గుడ కందుల సత్యం, జి బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, సుంకర సంపత్, ఎడ్ల రమేష్, జి రాజేశం, జిల్లా నాయకులు గజ్జల శ్రీకాంత్, రాయికంటి శ్రీనివాస్, కంపెల్లి అరవింద్, నరేష్, పుల్లెల మల్లయ్య, పున్నం రవి, వినయ్, భోగేష్, సందేశ్, రాకేష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ మార్కెట్‌కు కొత్త రూపు..

**– రైతు కేంద్రంగా అభివృద్ధి పనులు..**

**– కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న**

కరీంనగర్ టౌన్, మే 17(ప్రజాజ్యోతి) కరీంనగర్ వ్యవసాయ మార్కెట్‌ను ఆధునిక వసతులతో అభివృద్ధి చేసి రైతులకు మరింత అనుకూలంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న తెలిపారు. మార్కెట్ యార్డు దశదిశను మార్చేలా ప్రణాళికాబద్ధంగా పనులు కొనసాగిస్తున్నామని చెప్పారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. మార్కెట్ యార్డుల్లో పలు ప్రాంతాల్లో లైటింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయించామని తెలిపారు. అదేవిధంగా తాగునీరు, పారిశుధ్యం, షెడ్లు, రహదారులు తదితర సదుపాయాల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఆదివారం మార్కెట్ యార్డును స్వయంగా సందర్శించిన ఆకుల నరసన్న అక్కడి పరిస్థితులను పరిశీలించి అధికారులకు పలు



సూచనలు చేశారు. లైటింగ్ సదుపాయం ఏర్పాటు చేసిన ప్రాంతాలను పరిశీలించారు. రైతులు మార్కెట్‌కు వచ్చినప్పటి నుంచి ధాన్యం విక్రయం పూర్తయ్యే వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా మార్కెట్ కమిటీ నిరంతరం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

## బీరవెల్లి నర్సింగరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



బోయినిపల్లి, మే17( ప్రజా జ్యోతి): బోయినిపల్లి మండలం స్థంబంపల్లి గ్రామానికి చెందిన బీరవెల్లి నర్సింగరావు గత మూడు రోజుల క్రితం అనారోగ్య కారణాలతో చనిపోగా ఆదివారం కుటుంబ సభ్యులను భీరవెల్లి వెంకటేశ్వరావు, సాగర్ రావు ని స్థానిక నేతలలో కలిసి పరమాంసించడం జరిగింది. తనతోపాటు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుంటి శంకర్ , చింతపల్లి వెంకట రెడ్డి, బోయిని రాజు, చెన్నాడి వెంకటేశ్వరరావు,అక్కెనపల్లి కరుణాకర్,బత్తిని కమల్ గౌడ్, బాపు రెడ్డి, ముత్యపు ఎల్లయ్య, అక్కెనపల్లి మధుకర్, కోడూరి చందు, రాజిరెడ్డి, విజయ్, మోహన్ దాస్, కార్తీక్, రమేష్, శ్రీనివాస్ ,సృజన్,తదితరులు పాల్గొన్నారు.

## బాల్య జ్ఞాపకాలతో సందడిగా పూర్వ విద్యార్థుల కలయిక

**– 38 ఏళ్ల తర్వాత ఒక్కచోట చేరిన పత్తిపాక విద్యార్థులు**



ధర్మారం,మే17(ప్రజాజ్యోతి): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 38 సంవత్సరాల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సమ్మేళనానికి పూర్వ విద్యార్థులు వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను అతిథులుగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ అధికారి పీఎం షేక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు సరస్వతి చిత్రపటానికి పూలమాలవేసి,జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు వారు ప్రస్తుతం ఉన్న హోదాలను తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులు వివరాలు ఒకరికీ ఒకరు తెలియజేసుకున్నారు. మేము పత్తిపాక పాఠశాలలో చదువుకొని వివిధ రంగాలలో స్థిరపడిన మా పాఠశాలకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పీఎం షేక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరి జీవితంలో గురువు స్థానం మహోన్నతమైనదని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, ఉపాధ్యాయులు జీవితాన్నిస్తారని అన్నారు. పూర్వ విద్యార్థులు తాము చదివిన ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రస్తుత విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. ఇన్ని ఏళ్ల తర్వాత తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించి, మేమంటూ జ్ఞాపికలు అందజేయడం అభినందనీయమన్నారు. పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ, తాము నేర్పించిన విలువలతో కూడిన విద్యను విద్యార్థులు జీవితంలో ఆచరిస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ బాల్య జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన విందు భోజనం సహపంక్తిగా అందరు కలిసి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న,పూర్వ ఉపాధ్యాయులు సామ లక్ష్మారెడ్డి,సారాబు నరేష్, కాపర్తి మునిందర్,అంబటి లింగన్న,పూర్వ విద్యార్థులు ముత్యాల బలరాం రెడ్డి,కళ్ళెం జలపతి రెడ్డి,ఎదుల్ల. రాజారం నీలం వరలక్ష్మి,కిరణ్మయి, ఎల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుడు గుండ రామకృష్ణ మరణం పార్టీకి తీరని లోటు



చొప్పదండి, మే 17 ( ప్రజాజ్యోతి): చొప్పదండి కి చెందిన బిజెపి పార్టీ సామాజిక కార్యకర్త, పార్టీ నాయకుడు గుండ రామ కృష్ణ రెడ్డి గుండె పోటుతో మరణించడం పట్ల బిజెపి పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నట్లు బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ తెలిపారు. గత దశబ్ది కాలంగా సోషల్ మీడియా ద్వారా నిత్యం భారతీయ జనతా పార్టీ కోసం పనిచేస్తూ, ఆయన ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ పార్టీ కోసం చురుకుగా పనిచేశారు. వారి అకాల మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు నాయకులు, కార్యకర్తలు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు.

## ఖిలావనపర్తిలో కంటి పరీక్షల క్యాంప్‌కు విశేషస్పందన

### – సర్పంచ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షల శిబిరం



**ధర్మారం,మే17(ప్రజాజ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖిలావనపర్తి పాత గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మోతె కనకయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 60 మంది గ్రామస్తులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల అనంతరం17మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించిన వైద్యులు వారిని డాక్టర్ సంతోష్ కుమార్ రేకుర్తి కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. అలాగే 13 మందికి కంటి అద్దాలు,అవసరమైన మందులు పంపిణీ చేశారు. గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించేందుకు ఇటువంటి వైద్య శిబిరాలు ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోతె కావ్య వెంకటస్వామి, వార్డు సభ్యులు జెంగిలి లక్ష్మణ్,పాలగాని వనిత రాజమల్లు,ఆశావర్కర్ మద్దునాల విజయలక్ష్మి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక మాఫియాపై వీణవంక పోలీసుల ఉక్కుపాదం



**వీణవంక, మే17 (ప్రజాజ్యోతి)** వీణవంక మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. శనివారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో శ్రీరాములపేట గ్రామ బస్‌స్టాండ్ వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను వీణవంక పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ డ్రైవర్ మరియు యజమాని అయిన నేధురి రాజకుమార్ (29), తండ్రి మొగిలి, కోర్కల్ గ్రా మ నివాసిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు. ట్రాక్టర్ ఇంజిన్ నంబర్ టీ ఎస్ 02 యు బి 5042, ట్రాలీ నంబర్ టీ ఎస్ 02 యు బి 5043లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, నిబంధనలు ఉల్లంఘించి ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

# విద్యార్థులకు ఘన సన్మానం



**కరీంనగర్ టౌన్, మే 17( ప్రజాజ్యోతి )** కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ -- విద్యా విజయోత్సవం" కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) మరియు జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ, విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత గురువు స్థానం ఎంతో గొప్పదని, విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, ఉన్నత లక్ష్యాలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల సేవలు అనిర్వచనీయమని అన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఇదే స్ఫూర్తితో ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో ఆదర్శప్రాయులుగా ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో దేశ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడ్డాయని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన బోధన అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. ఒకప్పుడు ప్రైవేట్ విద్యాసంస్థల వైపు మొగ్గు చూపిన తల్లిదండ్రులు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల వైపు ఆసక్తి కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు విద్య, క్రీడలు, సాంకేతిక రంగాలతో పాటు వివిధ పోటీ పరీక్షల్లోనూ ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ప్రభుత్వ విద్యార్థులు సాధిస్తున్న విజయాలు విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పులకు నిదర్శనమని, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి జిల్లా, రాష్ట్ర స్థాయిలో కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి నంది శ్రీనివాస్ వ్యాఖ్యాతగా వ్యవహరించగా, ఆర్డీఓ మహేశ్వర్, విద్యాశాఖ ఏడీ మాధవి, సెక్టోరల్ అధికారులు మిల్కురి శ్రీనివాస్, అశోక్ రెడ్డి, దాసి శ్రీనివాస్, ఉమారాణి, మహేందర్, రవీందర్, డీసీఈబీ కార్యదర్శి భగవంతయ్య, ఎంఈఓలు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## వేములవాడ టీయూడబ్ల్యూజే హెచ్-143 నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**-అధ్యక్షులు గా కొలిపాక నర్సయ్య**

**- జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి.**



**వేములవాడ,మే,17:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపు సత్రంలో ఆదివారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) హెచ్-143 ఆధ్వర్యంలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించబడింది జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ బలోపేతం, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సభ్యుల సంక్షేమం ప్రధాన లక్ష్యాలుగా ముందుకు సాగాలనే ఉద్దేశంతో ఎన్నికల ప్రక్రియను నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. సమావేశంలో సభ్యుల సమ్మతితో నూతన కమిటీని ప్రకటించారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా కోలిపాక నర్సయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పాశం భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ అలీ, ఉపాధ్యక్షులుగా దేవరాజు, జబ్బర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో సభ్యులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేస్తూ పూలమాలలతో ఘన సత్కారం చేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కోలిపాక నర్సయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంఘ ఐక్యత, సభ్యుల సంక్షేమం కోసం అందరినీ కలుపుకొని సమిష్టిగా పనిచేస్తామని స్పష్టం చేశారు. వృత్తి పరమైన సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తూ జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేందుకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘానికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు, ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో కాంస్య పతకం

### – పోటీల్లో సత్తా చాటిన కనగర్తి విద్యార్థిని

**కొనరావుపేట, మే.17(ప్రజాజ్యోతి)**16వ జాతీయస్థాయి ఓపెన్ తైక్వాండో ఛాంపియన్షిప్ 2026 కనగర్తి విద్యార్థిని సత్తా చాటింది. 15,16,17లలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రాష్ట్ర తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో కొనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన పుట్ట శరణ్య కాంస్య పతకం సాధించినట్లు సన్రైజ్ తైక్వాండో అకాడమీ కోచ్ మంగళగిరి శ్రీనివాస్, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి 1500 మంది విద్యార్థులు పాల్గొనగా పూంసే విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించిందన్నారు. గతంలో కూడా పలుమార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో శరణ్య సత్తా చాటిందన్నారు.



# స్నేహానికి చిరస్మరణీయ నిదర్శనం

**-బాధలో ఉన్న స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు**

**-పిల్లల భవిష్యత్తు కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి**

**• మానవత్వం చాటిన 2009-10 బ్యాచ్ మిత్రులు**



**కోనరావుపేట,మే.17 (ప్రజా జ్యోతి)** ప్రస్తుత సమాజంలో మనుషుల మధ్య అనుబంధాలు, స్నేహ బంధాలు రోజు రోజుకూ తగ్గిపోతున్నాయని భావిస్తున్న సమయంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన కొందరు ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు తమ మానవత్వంతో, ఆప్యాయతతో, స్నేహానికి ఉన్న విలువను మరోసారి సమాజానికి చాటిచెప్పారు. కష్టాల్లో ఉన్న తమ చిన్ననాటి స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచి, ఆమె పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ చేసిన సహాయం ప్రస్తుతం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. పల్లిమక్త గ్రామానికి చెందిన మౌనిక, సుద్దాలలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2009-10 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివింది. పాఠశాల రోజుల నుంచే మంచి స్నేహబంధంతో ఉన్న ఆ బ్యాచ్ విద్యార్థులు, చదువులు పూర్తి అయిన తర్వాత కూడా పరస్పరం ఆప్యాయతను కొనసాగిస్తూ వస్తున్నారు. అయితే ఇటీవల మౌనిక భర్త ఆకస్మిక మరణంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తి లేకపోవడంతో ఆర్థికంగా, మానసికంగా మౌనిక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా ఇద్దరు చిన్నారుల భవిష్యత్తుపై ఆందోళన నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఆమె క్లాస్‌మేట్స్ అందరూ ఒక్కటయ్యారు. "స్నేహితురాలికి ఈ కష్టసమయంలో మనం తోడుగా ఉండాలి అనే ఆలోచనతో ముందుకొచ్చారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా ఒకరినొకరు సంప్రదించుకుని, తమ వంతు సహాయం అందించేందుకు నిర్ణయించుకున్నారు. ఎవరి స్థోమత మేరకు వారు విరాళాలు అందించారు. కొద్ది రోజుల్లోనే ఒక మంచి మొత్తాన్ని సేకరించారు. అయితే ఆ మొత్తాన్ని నేరుగా నగదు రూపంలో ఇవ్వకుండా, ఇది పిల్లల భవిష్యత్తుకు ఉపయోగపడాలి అనే మంచి ఉద్దేశంతో మౌనిక ఇద్దరు పిల్లల పేరిట బ్యాంకులో 50 వేల రూపాయల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. పిల్లలు ఉన్నత చదువులు చదివే సమయంలో ఆ డబ్బు వారికి ఉపయోగపడేలా ఈ నిర్ణయం తీసుకున్నారు. చిన్నారుల భవిష్యత్తు కోసం ముందుగానే భద్రత కల్పించాలనే ఆలోచనతో చేసిన ఈ సహాయం అందరినీ భావోద్వేగానికి గురిచేస్తోంది. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ, "మా స్కూల్ ఫ్రెండ్ మౌనిక కుటుంబానికి వచ్చిన కష్టం మమ్మల్ని ఎంతో కలచివేసింది. భర్తను కోల్పోయి ఆమె ఎంతో బాధలో ఉంది. కనీసం ఆమె పిల్లల భవిష్యత్తుకు మనం కొంత భరోసా ఇవ్వాలని మా బ్యాచ్ స్నేహితులంతా కలిసి ఈ నిర్ణయం తీసుకున్నాం. ఇది ఒక్కరి సహాయం కాదు... మా మిత్రబృందం అందరి సమిష్టి సహకారం వల్లే సాధ్యమైందని. అడగగానే స్పందించి సహాయం చేసిన ప్రతి స్నేహితుడికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. సమాజంలో ఇలాంటి సహాయ సహకారాలు మరికొందరికి స్ఫూర్తిగా నిలవాలి" అని తెలిపారు. సామాజిక బాధ్యతతో, స్నేహబంధానికి విలువనిస్తూ ముందుకొచ్చిన ఈ పూర్వ విద్యార్థుల చర్యపై గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. "నేటి యువతకు ఇది ఆదర్శం. స్నేహం అంటే కేవలం కలిసిమెలిసి తిరగడం మాత్రమే కాదు, కష్టసమయంలో అండగా నిలవడమని ఈ విద్యార్థులు నిరూపించారు" అని పలువురు పేర్కొన్నారు. బాధలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి, చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చేసిన ఈ సహాయం నిజమైన మానవత్వానికి, చిరస్థాయి స్నేహానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.

# జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బందెల రాజశేఖర్

**పెద్దపల్లి ప్రతినిధి మే17 ప్రజా జ్యోతి;** జర్నలిస్టుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, కానుగంటి రాజు లురాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సీనియర్ జర్నలి స్ట్ తెలుగు ప్రభ దినపత్రిక పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బందెల రాజశేఖర్ ఏకగ్రీవంగా ప్రకటించారు. ఆదివారం హన్మకొండ పట్టణంలోని ఆదర్శ లా కాలేజీలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రథమ సదస్సు రాష్ట్ర అధ్యక్షులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా జర్నలిస్టుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సదస్సు సందర్భంగా రాష్ట్ర కమిటీని ప్రకటించారు. అందులో భాగంగా పెద్దపల్లి జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు ప్రస్తుతం తెలుగు ప్రభ దినపత్రిక పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్న బందెల రాజశేఖర్ ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానుగంటి రాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంక్షేమం కోసం పోరాటం జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా తనపై నమ్మకంతో జాతీయ అధ్యక్షులు మానసాన్ని




కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ కానుగంటి రాజు ప్రకటించడంపై వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల కోసం వారి సంక్షేమం కోసం పోరాటం చేస్తానని తెలిపారు. జర్నలిస్టులను ఐక్యం చేస్తానని జర్నలిస్టుల సంక్షేమ సంఘం బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని బందెల రాజశేఖర్ తెలిపారు. త్వరలోనే పెద్దపెల్లి జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారీ సభ ఏర్పాటు చేయనున్నట్లుగా ప్రకటించారు.

## వి ఎన్ ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ఈనెల 23న ప్రారంభం



**శంకరపట్నం: మే 17 (ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం జాతీయ రహదారి పక్కన మైదానంలో ఈనెల 23న విఎన్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్నట్టు వెలుగునీడ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మోరె గణేష్ తెలిపారు ఈ సందర్భంగా మోరె గణేష్ మాట్లాడుతూ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ విఎన్ఆర్ స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు వూట్కూరి నరేందర్ రెడ్డి పేరు మీద విఎన్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది మొదటి బహుమతి 20000 రెండవ బహుమతి పదివేల తో పాటు భారీ ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ టోర్నమెంటులో మానకొండూర్ నియోజకవర్గం మరియు హుజురాబాద్ నియోజకవర్గం జట్లు పాల్గొంటారని ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మరియు మాజీ జెడ్పిటిసి కార్యవర్గ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గారు ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారని తెలిపారు గవర్నమెంట్ లో పాల్గొనే క్రీడ జట్లు ఈనెల 21 లోపు తమ పేర్లు నమోదు చేసుకునేవారు క్రింది నెంబర్లను సంప్రదించగలరు దాసరి శివ స్వామి 9100329475 కోరేపల్లి శివప్రసాద్ 6309467780 ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు దండు రాజేష్ ఉపసర్పంచ్ మరియు కాలేసి కరుణాకర్ ఎలుక పెల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## ముస్తాబాద్‌లో పెన్షన్ లబ్ధిదారులకు నెట్ నుంచి 'చేయూత' సేవలు

**ముస్తాబాద్, మే17 (ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ పంచాయతీ కార్యాలయంలో నేటి నుంచి 'చేయూత' పెన్షన్ లబ్ధిదారుల సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇప్పటివరకు ఆసరా పెన్షన్ పొందుతున్న వారి వివరాలను ఆధార్ ద్వారా ధృవీకరించి ఫోటోలు సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధాప్య, బీడీ కార్మికులు, ది వ్యాంగులు తదితర లబ్ధిదారుల వివరాలను నమోదు చేస్తున్నారు. ప్రజలు సహకరించి అవసరమైన పత్రాలతో హాజరుకావాలని పంచాయతీ కార్యదర్శి రమేష్ కోరారు.



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గడ్డివాము దగ్ధం

**గంభీరావుపేట మే 17 (ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో లూజు లైన్ల కారణంగా ఆదివారం రోజున రైతు గొండ్లె దేవేందర్ యొక్క పశుగ్రాసం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి 20 వేల రూపాయలు దగ్ధమైంది అని రైతు పేర్కొన్నారు. ఇకనైనా అధికారులు పట్టించుకోని ఇట్టి లూజు లైన్లను డ్యామేజ్ పోల్స్ కొత్త వా టిని వేసి ఇట్టి ప్రమాదం నుండి నివారించవలసిందిగా రైతులు కోరుతున్నారు. అదేవిధంగా పంటను దున్నే సమయంలో వ్యవసాయ పనులు చేసుకునే సమయంలో విద్యుత్ తీగలు తగులుతుందన భయ ంతో వణుకుతూ పనిచేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా లూజు లైన్లను సవరించాలని రైతులు విద్యుత్ అధికారులను కోరారు.



## కొనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నియామకం.

-అధ్యక్షులుగా మానుక సత్యం



కొనరావుపేట, మే.17(ప్రజాజ్యోతి) కొనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా మానుక సత్యం,నియమితులయ్యారు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో నిమ్మపెల్లి ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం,కు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వ విప్ శ్రీనివాస్ కు జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తల అభివృద్ధికి మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపే తానికి కృషి చేస్తారని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకమైన మానుక సత్యం ను కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య,పాల్గొని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించారు. ఇందులో జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా, ఫిరోజ్ ఫాష,నరేష్నాయక్, బండ నరసయ్య యాదవ్,గొట్టే రుక్మిణి, నాలుక సత్యం, బాశెట్టి నాగరాజు, అజీమ్ పాషా కర్రోల్ల భాస్కర్,శంకరయ్య, ఎల్లయ్య,దేవదాస్, మనోజ్ ,రవీందర్ రెడ్డి, రవి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలు సూదుల శ్రీకాంత్

– 17 వ సారి రక్తదానం చేసి అండగా నిలిచారు



బోయినిపల్లి ,మే 17 (ప్రజా జ్యోతి): బోయినిపల్లి మండలం బూరుగు పల్లి గ్రామానికి చెందిన సూదుల శ్రీకాంత్ 17 వ సారి రక్తదానం చేసి మానవ త్వాన్ని నిరూపించుకున్నారు. నిరుపేద కుటుంబానికి రక్తం అవసరం ఉండడంతో ఫోన్లో సంప్రదించడంతో వారు వెళ్లి రక్తదానం నిర్వహించినట్లు తెలిపారు. మానవత్వమే లక్ష్యంగా సామాజిక సేవే ప్రధా నంగా ముందుకు కదుల ుతున్న సూదుల శ్రీకాంత్ పలువురు అభినందించారు.

## కోదురుపాక లో వార్డు ప్రజలకు సొంత డబ్బులతో నీటి సరఫరా చేసిన వార్డు సభ్యురాలు



బోయినిపల్లి, మే17 (ప్రజా జ్యోతి): బోయినిపల్లి మండలం లోని కోదురు పాక గ్రామంలో గత కొన్ని రోజులుగా నీటి ఎద్దడి ఏర్పడడంతో ప్రజలు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దీనిని గమనించిన ఏడవ వార్డు సభ్యురాలు ఎలగందుల సులోచన తన సొంత ఖర్చులతో వార్డులో ఉన్న ప్రజలందరికీ ట్యాంకర్ ద్వారా నీటిని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు.

# నేతన్నలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- చేనేత సంఘాల ఋణ మాఫీలకు కృషి
- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- ఘనంగా పద్మశాలి సంఘం ఆత్మీయ సమ్మేళనం



**పెద్దపల్లి ప్రతినిధి మే17 ప్రజా జ్యోతి!** పూర్వం గ్రామాల్లో తెల్లవారుజామునే లేచి మగ్గాలు నేస్తూ సమాజానికి వస్త్రాలు అందించిన ఘన చరిత్ర పద్మశాలీలదని, కులవృత్తినే నమ్ముకున్న ఏ కుటుంబం కూడా ఎన్నడూ దివాలా తీయలేదని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు కొనియాడారు. కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్ లో ఆదివారం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలి ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అటు రైతన్నకు, ఇటు నేతన్నకు సమానంగా అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పద్మశాలీల కులవృత్తిని బతికించుకోవాలనే సంకల్పంతో ఇప్పటికే ప్రభుత్వం ద్వారా సుమారు రూ. 30 కోట్ల వ్యక్తిగత రుణాలను మాఫీ చేసినట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర హైండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ దూడం వెంకటరమణ, పద్మశాలి సహకార కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పద్మశాలీల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల దృష్టికి తీసుకెళ్లి వంద శాతం న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే సుల్తానాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో పద్మశాలి కమ్యూనిటీ భవనాలను నిర్మించామని గుర్తుచేశారు. స్థానిక సంఘం నాయకులు కోరిన విధంగా రాబోయే రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రతి ఏటా రూ. 20 లక్షల నుండి రూ. 25 లక్షల చొప్పున నిధులు కేటాయించి, నియోజకవర్గంలో ఎక్కడెక్కడైతే కమ్యూనిటీ హాళ్లు, పెండింగ్‌లో ఉన్న కాంపౌండ్ వాల్ పూర్తి చేస్తామని వేదిక ద్వారా హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూమి కొరత తీవ్రంగా ఉందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో స్థలాలు దొరక్కపోవడం వల్లే కోర్టు భవనం, మోడల్ స్కూల్, కస్తూర్బా విద్యాలయం, రూ. 5 కోట్ల మహిళా సమాఖ్య భవనాలను రాఘవాపూర్, పెద్దాపూర్ వంటి శివారు ప్రాంతాలకు తరలించాల్సి వచ్చిందన్నారు. పెద్దపల్లి పట్టణంలో పద్మశాలి భవన నిర్మాణానికి స్థలం కేటాయించే విషయమై సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ వేముల రామమూర్తితో కలిసి సమన్వయం చేసుకుంటూ, ఎక్కడ ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నా దాన్ని పరిశీలించి ఖచ్చితంగా ఇప్పించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పద్మశాలి రాష్ట్ర అధ్యక్షులు వల్లకట్ల రాజ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల బాలరాజు, జిల్లా అధ్యక్షులు వేముల రాంమ్మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి అయిల రమేష్, ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్,ఓదెల దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య,జూలపల్లి మాజీ జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగు యాదగిరి, నాయకులు కొలిపాక సత్తయ్య, స్వతంత్ర కుమార్, పలు మండలాల అధ్యక్షులు, మహిళలు, పద్మశాలి కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రవేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

– బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్



**బోయినిపల్లి, మే 17 ( ప్రజా జ్యోతి )** బోయినిపల్లి మండలం ప్రవేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాహక్కు చట్టంను అమలు చేయడం లేదు అని విద్య అంటే వ్యాపారంలా తయాంయిందని ప్రవేట్ విద్యాసంస్థల లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు లేకపోవడం వల్ల ఇష్టారాజ్యంగా కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులను వసూలు చేస్తున్నాయి అని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపై ప్రత్యేక చొరవ తీసుకొని ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని తెలిపారు. ప్రవేట్ విద్యాసంస్థలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలలోనే పాఠ్యపుస్తకాలను అధిక ధరలకు అమ్ముతున్నారని దీనిపై విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అలా జరగకుండా విద్యార్థుల తల్లిదండ్రులపై భారం పడకుండా చూడాలని కోరారు. ఫీజుల నియంత్రణ చట్టం తీసుకొస్తే ఫీజులను ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారమే చెల్లించవచ్చు అని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు ఏ భారం పడకుండా ఉంటుందని తక్షణమే ఆ దిశగా ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాకేష్, ప్రశాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన నేతాజీ యూత్

**తిమ్మాపూర్ మే 17 ( ప్రజాజ్యోతి) :-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామనికి చెందిన కవ్వంపల్లి దుర్గయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఇరవై ఐదు కిలోల బియ్యం ఆదివారం అందించడం జరిగింది. వారి కుటుంబానికి మనో ధర్యాన్ని కలిగించాలని అభగవంతుణ్ణి కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా నగదు బహుమతులు



ధర్మారం,మే17(ప్రజాజ్యోతి న్యూస్): ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించి,నగదు బహుమతులు,ప్రశంస పత్రాలు అందజేశారు. ఇంటర్మీడియట్‌లో 991 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు పొందిన విద్యార్థిని సింధుజకు రూ. 10 వేల నగదు బహుమతితో పాటు ప్రశంస పత్రాన్ని కలెక్టర్ అందించారు. అలాగే క్రీడల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన జే.త్రిషకు కూడా రూ. 10 వేల నగదు బహుమతి,ప్రశంస పత్రం ప్రదానం చేశారు. అదేవిధంగా పదవ తరగతిలో మొదటి రెండు స్థానాలు సాధించిన విద్యార్థినులు సంజన, సౌమ్యలను ప్రశంస పత్రాలు, బహుమతులతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు. ధర్మారం ఆదర్శ పాఠశాల విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్‌కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ విజయరమణరావు,ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్‌కుమార్,ఎంఈఓ ప్రభాకర్,ఎస్‌జీఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కె. లక్ష్మణ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయి ఫలితాలతో బేతిగల్ ప్రభుత్వ బడి సత్తా

**-100% ఉత్తీర్ణతతో రికార్డు -- 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' లక్ష్యంగా ముందడుగు**



వీణవంక, మే 17(ప్రజాజ్యోతి ) ప్రజా పాలన ప్రగతికి ప్రణాళికలో భాగంగా ఆదివారం బేతిగల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, విద్యాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో బేతిగల్ ప్రభుత్వ పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఈ అద్భుత విజయాన్ని అందుకున్న విద్యార్థులను గ్రామ సర్పంచ్ చొప్పరి సారమ్మ--సారయ్య ఘనంగా అభినందించారు. విద్యార్థులకు శాలువాలు కప్పి సన్మానిస్తూ వారి ప్రతిభను కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ సారమ్మ మాట్లాడుతూ, బేతిగల్ పాఠశాలకు ప్రతిష్ఠాత్మకమైన "తెలంగాణ పబ్లిక్ స్కూల్" హోదా పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని తెలిపారు. అయితే ఇందుకోసం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో త్వరలో "బడిబాట" కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో వేలాది రూపాయలు ఖర్చు చేసే బదులు, తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్య, ఆధునిక సౌకర్యాలను వినియోగించుకొని తమ పిల్లలను బేతిగల్ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల సంఖ్య పెరిగితే పాఠశాలకు మరిన్ని విద్యా వసతులు, అభివృద్ధి పనులు మంజూరై స్కూల్ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి ఫలితాలు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మడ్డి మహేష్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కిషన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మసాడి చొక్కారావు, మాజీ ఎంపీటీసీ రవీందర్ రావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఉమాదేవి, వీవోఏలు, కారోబార్ పల్లెర్ల మహేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఎఫ్ ఆర్ ఎస్ హాజరులో హరికృష్ణ రెడ్డికి ప్రశంసా పత్రం




ఇల్లంతకుంట మే 17(ప్రజాజ్యోతి) ఎఫ్‌ఆర్‌ఎస్ హాజరులో ప్రతిభహరికృష్ణ రెడ్డికి ప్రశంసా పత్రంవిద్యా విజయోత్సవంలో 90 శాతం పైగా నమోదుకు గుర్తింపు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన విద్యా విజయోత్సవ కార్యక్రమంలో ఎఫ్‌ఆర్‌ఎస్ హాజరులో 90 శాతం పైగా నమోదు చేసినందుకు గాను హరికృష్ణ రెడ్డి కి ఘనమైన గుర్తింపు లభించింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ వేదికగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ మరియు జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ చేతుల మీదుగా ఆయన ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పాఠశాలల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి హాజరు శాతాన్ని పకడ్బందీగా పెంచడంలో హరికృష్ణ రెడ్డి చూపిన చొరవను ఈ సందర్భంగా అధికారులు ప్రత్యేకంగా కొనియాడారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో జవాబుదారీతనాన్ని పెంచేందుకు ఇటువంటి కృషి ఎంతో అవసరమన్నారు. ప్రశంసా పత్రం అందుకున్న హరికృష్ణ రెడ్డి ని జిల్లా విద్యాశాఖ అధికారులు, ఇల్లంతకుంట మండల ఉపాధ్యాయులు మరియు తోటి సిబ్బంది ఘనంగా అభినందించారు.

# మహాన్యూస్ అధినేత వంశీ వ్యాఖ్యలు సిగ్గుచేటు . బిజెపి కోవర్ట్ వంశీ

**– ఆర్ఎస్ పునీత్ పై చేసిన వ్యాఖ్యాలు వెనక్కి తీసుకోవాలి**

**– బి ఆర్ ఎస్ నాయకులూ కొంకటి శేఖర్**



బోయినిపల్లి, మే17 (ప్రజా జ్యోతి ): బోయినిపల్లి మండలం ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తనయుడు మీద మహాన్యూస్ వంశీ పెట్టిన మహా న్యూస్ లో పెట్టిన పోల్స్ వేంటానే డిలిట్ చేయాలి లేకుంటే తగిన రీతిలో బుద్ది చెప్తం అన్నారు దేశ వ్యాపంగా సంచలనశీ అవుతున్న ఒక మైనర్ అమ్మాయిపై అఘాయిత్యం చేసిన బండి భగీరథ్, ఆ అబ్బాయి చేసింది తీవ్రమైన నేరం అని ప్రెస్మిట్స్ పెట్టీ కేసు విషయం పురోగతి సాధించేలా వీరోచిత పోరాటం చేసిన బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కుమారుడు నీతి పరుడా అంటూ మహా న్యూస్లో పోల్ పెట్టీ తన కుసంస్కారం కుటిల నీతి బయట పెట్టినాడు, అసలు నువ్ మీడియా ప్రతినిదివా లేక బీజేపీ కార్యకర్తవనీకు రాజకీయాలు ఇష్టం ఉంటే వెళ్లి బిజెపి పార్టీలో జైన్ క అంతే కానీ ఇలాంటి చిల్లర పోల్స్ పెట్టుడు బందు చేయి ఇలాంటి లత్కోర్ జర్నలిస్టు కి తెలంగాణ ప్రజలు అతి త్వరలో బుద్ది చెప్పడం ఖాయం. ఇది మల్లి రిపీట్ అయితే బాగోదు అని అన్నారు తెలశిగాణా ప్రజలు నిన్ను నీ న్యూస్ ఛానల్ ని బాయికాట్ చేస్తాం అన్నారు.

# పల్లిమక్త లో ఘనంగా బడిబాట కార్యక్రమం





కొనరావుపేట, మే.17(ప్రజాజ్యోతి) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా, కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో విద్యా వారోత్సవాల సందర్భంగా బడిబాట కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించబడింది. సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్ ,ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ వాసంపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యువకులు కలిసి గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి. బడి ఈడు పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని వినమ్రంగా కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పుస్తకాలు, యూనిఫార్మ్, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య అందుతుందని తెలియజేశారు. ఈ సదవకాశాన్ని ప్రతి తల్లిదండ్రి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విద్య యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పారు.

## లారీ డ్రైవర్ పై దాడి సంఘటనలో ఇరువురిపై కేసు నమోదు

**– ఎస్ఐ పి. అనిల్ కుమార్**

**గంభీరావుపేట మే17 (ప్రజా జ్యోతి)** గంభీరావు పేట మండల కేంద్రంలో లారీ డ్రైవర్ పై దాడి చేసిన ఇరువురు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి. అనిల్ కుమార్ ఆదివారం రోజున తెలిపారు. గంభీరావు పేట మండలం సముద్రాలింగాపూర్ గ్రామం నుండి మండల కేంద్రానికి ధాన్యం లారీ శనివారం మండల కేంద్రానికి తీసుకు వస్తుండగా లారీ డ్రైవర్ పల్లపు రవి పై ఇదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు దాడి చేశారు. పోలీస్ లారీ అసోసియేషన్ సభ్యులు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని లారీ యజమానుల సంఘం డిమాండ్ చేస్తున్నారు. చర్యలు తీసుకోనట్లయితే రాష్ట్రవ్యాప్తంగా లారీ ఇలా బందుకు పిలుపు ఇస్తామని రాష్ట్ర నాయకులు తెలిపారు. దాడి చేసిన ఇరువురి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి. అనిల్ కుమార్ తెలిపారు.

## హిందూ ఉత్సవ సమితి నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**కొనారావుపేట, మే.17(ప్రజా జ్యోతి)** కొనరావు పేట మండలం నాగారం గ్రామంలో హిందూ ఉత్సవ సమితి నూతన కార్యవర్గన్ని ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా కీసరీ రామచంద్రం, ఉపాధ్యక్షులు సైన్ల నాగరాజు, కోశాధికారి ఊరటి మధుకర్,లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ హిందూ సాంప్రదాయాలు పండుగలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఐకమత్యంతో అన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు సభ్యుల సహకారం అవసరమని పేర్కొన్నారు. నూతన కమిటీని గ్రామస్తులు అభినందనలు తెలియజేసి వారి పదవి కాలంలో సేవా కార్యక్రమాలు చేపట్టి కమిటీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ధాన్యం తరలింపులో జాప్యం

**వట్టి మల్ల లో ప్రధాన రహదారిపై ధాన్యం బస్తాలతో రైతుల ధర్నా....**



**కోనరావుపేట, మే.17(ప్రజా జ్యోతి)** ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకునేందుకు రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యం పోసి నెలలు గడుస్తున్నా ధాన్యం తరలింపులో జాప్యంతో కోనరావు పేట మండలం వట్టిమళ్ళ లో రైతులు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. రోడ్డు పై దాన్యం బస్తాల ఉంచి సుమారు గంటపాటు ధర్నా నిర్వహించడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. లారీల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న సంబంధిత అధికారులు, నాయకులు పట్టించుకోవడంలేని రైతులు వాపోయారు. పోలీసులు చేరుకొని రైతులను సముదాయించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కరీంనగర్ 51 డివిజన్ లో ఉచిత ఆరోగ్య శిబిరం

**కొత్తపల్లి కరీంనగర్ రూరల్/మే17,(ప్రజా జ్యోతి )**
కరీంనగర్ ఎలక్ట్రికల్ వైండింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్లి ఆధ్వర్యంలో ఈరోజు వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు కంది కృష్ణారెడ్డి గ 63వ జయంతి సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్స్ శ్రీ సప్తగిరి మరియు సాయి కృష్ణ ఎలక్ట్రికల్ అండ్ వైన్డింగ్ వర్క్స్ వారు మరియు శివ ఎలైట్ కిడ్నీ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ పి శివకుమార్ డాక్టర్ పి నిరోషా లి సారధ్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా ట్రినిటీ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రమణారెడ్డి మానకొండూర్ మండలం గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సురేష్ గారు మరియు 51వ డివిజన్ కమిటీ డెవలప్మెంట్ చైర్మన్ వంగ వెంకటేశ్వర్లు మరియు శ్రీ సప్తగిరి లైన్స్ క్లబ్ మెయిల్స్ అండ్ వీల్స్ డిస్టిక్ కోఆర్డినేటర్ గడప కోటేష్ కుమార్ శ్రీ సప్తగిరి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కొండం అంజి రెడ్డి గారు సెక్రెటరీ అనివేని శ్రీనివాస్ క్లబ్ వైస్ చైర్మెన్ కేవ ఉపాధ్యక్షులు పామరాజు



రామారావు కేవా జిల్లా అధ్యక్షులు దొంత రవీందర్ గారు ప్రధాన కార్యదర్శి తిప్పర్తి రత్నాకర్ గారు మరియు బాడీ సభ్యులు ప్రజలు మెకానికులు పాల్గొనడం జరిగింది అలాగే కీర్తిశేషులు కంది కృష్ణారెడ్డి కుమారులు కంది శ్యామ్ సుందర్ రెడ్డి కంది వెంకట్ రాంరెడ్డి వారు జయంతి సందర్భంగా లిచర్ల భూత్కూర్ నాయిని మల్లేశం మన మెకానిక్ సోదరుడు తనకి పెరాలసిస్ రావడంతో తనకి పదివేల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు మరియు ప్రజలకు మెకానిక్ సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 51 డివిజన్ లో ఉచిత ఆరోగ్య శిబిరం



**కొత్తపల్లి ,మే 17( ప్రజా జ్యోతి )** కరీంనగర్ ఎలక్ట్రికల్ వైండింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్లి ఆధ్వర్యంలో ఈరోజు వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు కంది కృష్ణారెడ్డి గ 63వ జయంతి సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్స్ శ్రీ సప్తగిరి మరియు సాయి కృష్ణ ఎలక్ట్రికల్ అండ్ వైన్డింగ్ వర్క్స్ మరియు శివ ఎలైట్ కిడ్నీ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ పి శివకుమార్ డాక్టర్ పి నిరోషా లి సారధ్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథులుగా ట్రినిటీ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రమణారెడ్డి మానకొండూర్ మండలం గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సురేష్, 51వ డివిజన్ కమిటీ డెవలప్మెంట్ చైర్మన్ వంగ వెంకటేశ్వర్లు, శ్రీ సప్తగిరి లైన్స్ క్లబ్ మెయిల్స్ అండ్ వీల్స్ డిస్టిక్ కోఆర్డినేటర్ గడప కోటేష్ కుమార్ శ్రీ సప్తగిరి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కొండం అంజి రెడ్డి, సెక్రెటరీ అనివేని శ్రీనివాస్ క్లబ్ వైస్ చైర్మెన్ కేవ ఉపాధ్యక్షులు పామరాజు రామారావు కేవా జిల్లా అధ్యక్షులు దొంత రవీందర్ ప్రధాన కార్యదర్శి తిప్పర్తి రత్నాకర్ మరియు బాడీ సభ్యులు ప్రజలు మెకానిక్ లు అలాగే కీర్తిశేషులు కంది కృష్ణారెడ్డి కుమారులు కంది శ్యామ్ సుందర్ రెడ్డి కంది వెంకట్ రాంరెడ్డి వారు జయంతి సందర్భంగా లిచర్ల భూత్కూర్ నాయిని మల్లేశం మన మెకానిక్ సోదరుడు తనకి పెరాలసిస్ రావడంతో తనకి పదివేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు మెకానిక్ సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# యూసిఎఫ్ పథకం అధికారి సుడిగాలి పర్యటన



**కరీంనగర్ కార్పొరేషన్, మే 17( ప్రజాజ్యోతి )** కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా ఆదివారం రోజు " అర్బన్ చాలేంజ్ ఫండ్ "స్కీం అధికారి నగరంలో ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. నగర సమగ్ర అభివృద్ధి నేపథ్యంలో విలీన గ్రామాల డివిజన్లైన రేకుర్తి, తీగలగుట్టపల్లి, ఆరెపల్లి, సీతారాంపూర్ తదితర ప్రాంతాలను సందర్శించారు. సంబంధిత ప్రాంతాల అభివృద్ధి నేపథ్యంలో స్థానిక రోడ్లు, అంతర్గత డ్రైనేజీ లు, వరద నీటి కాలువలు, స్కైవాక్ నిర్మాణ ప్రదేశాలను స్వయంగా తనిఖీ చేసి పరశీలించారు. వర్షాకాలంలో తలెత్తే వరద సమస్యలు, మురుగు నీటి పారుదల ఇబ్బందులను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నగరంలోని డంపింగ్ యార్డును సందర్శించి పరిశీలించారు. అర్బన్ చాలేంజ్ ఫండ్ పథకంలో ప్రతిపాదించిన ప్రాజెక్టుల వారిగా నగరంలో క్షేత్ర స్థాయిలో వాటి స్థితిగతులను తనిఖీ చేసి పరిశీలించారు. కేంద్ర అధికారి పర్యటన సందర్భంగా నగరపాలక సంస్థ అధికారులు కేంద్ర బృందానికి ప్రతిపాదనలపై సమగ్ర వివరాలను అందించారు. ట్రాఫిక్ నియంత్రణ, పాదచారుల భద్రత కోసం మోడల్ రోడ్లు, జంక్షన్ల అభివృద్ధి, స్కైవాక్‌లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం, లోతట్టు ప్రాంతాలలో వరద ముంపును నివారించేందుకు డ్రైనేజీల పునరుద్ధరణ, నూతన కాలువల నిర్మాణంకు సంబంధించిన ప్రాజెక్టుల ప్రతిపాదనల పై క్షేత్ర స్థాయిలో పరిశీలిన చేశారు. ఈ పర్యటనలో ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ సంజీవ్ కుమార్, డీఈ దేవేంధర్, ఏఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## కొనరావుపేట మండల ఉప సర్పంచ్ల ఫోరం ఎన్నిక. అధ్యక్షులుగా లంబ రాజు



**కొనరావుపేట, మే.17(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలంలోని 28 గ్రామాల ఉపసర్పంచులు కలిసి కొనరావుపేట మండల ఫోరం అధ్యక్షునిగా నిజామాబాద్ ఉప సర్పంచ్ లంబ రాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో ఉపాధ్యక్షులు గంగారాం సంపత్, వట్టిమల్ల ప్రధాన కార్యదర్శి తిక్కల నవీన్, బావుసాయి పేట ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఫోరమ్ అధ్యక్షులు మాట్లాడుతూ. ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామాభివృద్ధి స్థానిక సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా పనిచేస్తూ సభ్యుల హక్కుల సాధనకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు.

## ఎఫ్ సెట్ -2026లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

**కరీంనగర్ టౌన్, మే17 (ప్రజాజ్యోతి)** ఆదివారం ప్రకటించిన ఎఫ్ సెట్ – 2026లో శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఎప్సెట్ ఫలితాల్లో పి. స్ఫూర్తిశ్రీ 1338వ ర్యాంకు, ఇ. అఖిల 1390వ ర్యాంకు, యస్. భార్గవి 1512వ ర్యాంకు, షేక్ హుస్సేన్ జాఫర్ 2589వ ర్యాంకు, యస్. హారిక 2592వ ర్యాంకు, యస్. రవి 3323వ ర్యాంకు, మహేశ్వరి 3455వ ర్యాంకు, ఎ. సుహాస్యా రెడ్డి 3548వ ర్యాంకు, యం. సాయి సాత్విక్ 3806వ ర్యాంకు, బి. సాయి అఖిల్ 4325వ ర్యాంకు, బి. విఘ్నేష్ వర్ధన్ 4824వ ర్యాంకు, పి. హాసిని రావు 5600వ ర్యాంకు సాధించారు. అదేవిధంగా పదివేల లోపు ర్యాంకులు 30 మంది విద్యార్థులు సాధించడం విశేషమని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో అత్యున్నత ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను శ్రీ చైతన్య చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి అభినందించారు. ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపల్స్, ఏజీఎం శ్రీనివాస్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## హిందువులంతా ఏకం కావాలి..హిందూ శక్తి చాటాలి

**– ఆధ్యాత్మిక,సామాజిక చైతన్యానికి సమ్మేళన వేదిక.**



.ధర్మారం,మే17(ప్రజాజ్యోతి ): "హిందువులంతా ఏకం కావాలి.. హిందూ శక్తి చాటాలి" అనే నినాదంతో హిందూ సమ్మేళనం,ఆధ్యాత్మిక, సామాజిక చైతన్యా నికి వేదికగా మారాయి. పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో ఆదివారం సాయంత్రం హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు, యువత,హిందూ సంఘాల ప్రతినిధులు భారీగా హాజరయ్యారు. మొదటగా భక్తుల అందరితో కలిసి గోపూజ కార్యక్రమం నిర్వహించారు. పత్తిపాక హనుమాన్ భక్త బృందం హనుమాన్ చాలీసా పారాయణం చేస్తు భక్తులకు వినిపించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ సనకాసనంద స్వామీజీ భారత మాతకు పూలమాల వేసి,జ్యోతిప్ర జ్వలన చేశారు. ఈ సమ్మేళన వేదికపై సనకాసనంద స్వామీజీ హిందూ భక్తులను ఉద్దేశించి మాట్లాడు తూ...ఇటీవలి కాలంలో భారతీయ సంస్కృతి,సంప్రదాయాల పరిరక్షణ అవసరం పెరుగుతున్న నేపథ్యం లో హిందూ సమ్మేళనం నిర్వహించడం ప్రాధాన్యత సంతరించ ుకుందన్నారు. సమాజంలో ఐక్యత,ధర్మ పరిరక్షణ, యువతలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడం ప్రధాన లక్ష్యాలు అని పేర్కొనా న్నరు. స్వామీజీ హిందూ ధర్మ గొప్పతనం, సంస్కృతి పరిరక్షణ,భక్తి మార్గం గురించి ఉపన్యాసం చేసారు. స్వామిజీ సందేశాలు యువతలో నైతిక విలువలు పెంపొందించడంలో దోహదపడతాయని భక్తులు భావిస్తున్నారు. కార్యక్ర మంలో భజనలు,ధార్మిక ప్రసంగాలు, హిందూ ఐక్యతపై చర్చలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చార ు.హిందూ సమ్మేళనం కేవలం ఒక సమావేశం మాత్రమే కాకు ండా, సమాజంలో ధార్మిక చైతన్యం, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ఒక ఉద్యమంగా నిలవాలని నిర్వాహకులు ఆకాంక్షిం చారు. యువత ధర్మం పట్ల అవగాహన పెంపొందించుకొని సమాజ సేవలో ముందుకు రావాలన్నారు. ఈ సమ్మేళనంలో ప్రధాన వాక్త తూర్పాటి. చంద్రశేఖర్,వాక్త తారాబాయి,హనుమాన్ సేన వ్యవస్థాపకులు పల్లెర్ల. శేఖర్,నూతి మల్లయ్య,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మందపల్లి. గంగరాజు,సర్పంచ్ మందాల. శ్రావణి హరీష్, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వం



**ఎండపల్లి, మే 17, ప్రజా జ్యోతి** దాదాపు 21 సంవత్సరాల తర్వాత తమ స్నేహితులు, చదువు చెప్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు మురిసిపోయారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ సందడిగా గడిపారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పాత గూడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సె స్సీ 2004 –2005 సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు, ఆదివారం హోటల్ సంవిధ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా నిర్వహించారు. తమపై విద్యార్థుల ప్రేమాభినాలు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరిం చుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశలో గురువులతో మెలిగిన సందర్భాలను తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు,

## పెద్దపల్లి జిల్లాలో అత్యధిక హాజరు విద్యార్థి విక్రమ్ కు సన్మానం



**మంథని, మే 17 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో అత్యధిక హాజరు శాతం సాధించిన మంథని మండలం కన్నాల జెడ్పీహెచ్ఎస్ 9వ తరగతి విద్యార్థి పిట్టల విక్రమ్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద, మంథని మండల విద్యాశాఖాధికారి దాసరి లక్ష్మి, కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, పాఠశాల హెచ్ఎం హరిప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై విక్రమ్‌ను శాలువాతో సత్కరించి, మెమొంటో అందించి అభినందించారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ ప్రతీ రోజు విజయానికి ఒక అడుగు, నిరంతర హాజరు మనకు ఎన్నో మంచి అవకాశాలను తెచ్చిపెడుతుందని తన సంతోషాన్ని పంచుకున్నాడు. విక్రమ్ చూపిన క్రమశిక్షణ, పట్టుదల జిల్లాలోని మిగతా విద్యార్థులందరికీ ఆదర్శమని ముఖ్య అతిథులు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయ బృందం కొనియాడారు.

## ఎల్లమ్మ దేవత కృపతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలి.

**ప్రత్యేక పూజలు చేసిన .మాజీ ఎంపీపీ. సర్పంచ్.**



**కాల్వ శ్రీరాంపూర్ మే17 (ప్రజా జ్యోతి)** రేణుక ఎల్లమ్మ తల్లి దేవత కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ సర్పంచ్ ఆరెల్లి. రమేష్ లు ఆదివారం రోజున ప్రత్యేక పూజలు చేపట్టారు. పోచమ్మ వేడుకలను గౌడ కులస్తుల ఆధ్వర్యంలో. ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు. వివిధ పార్టీల నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## ఎంసెట్ లో 765 ర్యాంక్ సాధించిన మంథని విద్యార్థి మహోధీత్



**మంథని, మే 17 (ప్రజాజ్యోతి):** మంథని పట్టణానికి చెందిన నారదభట్ల మహోధీత్ ఎంసెట్ లో 765 ర్యాంక్ సాధించాడు. కొటానిక్ చంద్ర నారద పట్ల అనురాధ రాజేశ్వర్ కుమారుడు ఎంసెట్ లో 765 మార్కులు ర్యాంకు సాధించడం పట్ల వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కష్టపడి చదివించినందుకు తమ కుమారుడు మంచి ర్యాంక్ సాధించాడని ఆనందించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలు

# ప్రతి ఒక్కరికి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలి




- ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు
- మండలాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు వారం రోజుల్లో సన్మానం
- ప్రతి హైస్కూల్ పరిధిలో టాపర్ విద్యార్థుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి
- పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా పేరేంట్స్ అప్రమత్తంగా ఉండాలి
- విద్యా వారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, మే--17 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ఆదివారం ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విద్యా వారోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకున్న 98 మందికి పైగా విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించడం ఆనందదాయకమని తెలిపారు. ఈ ఫలితాల సాధనలో కృషి చేసిన ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో రిన్నోవేషన్ పనులు, టాయిలెట్లు, అదనపు తరగతి గదులు, తాగునీటి సదుపాయాలు, చిన్నపాటి మరమ్మత్తులు వంటి అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి పూర్తి చేశారని అన్నారు. ప్రస్తుతం అనేక ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రంగా సందర్శించిన తెనుగువాడ పాఠశాల అప్పట్లో శిథిలావస్థలో ఉండేదని, అనంతరం దానిని పూర్తిగా రిన్నోవేట్ చేసి కలెక్టర్ ఆధ్వర్యంలో అద్భుతంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడం సంతోషకరమని అన్నారు. పెద్దపల్లి పట్టణ పరిధిలో పదవ తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన 98 మంది విద్యార్థులు ఉన్నారని, మిగిలిన ఐదు గ్రామీణ మండలాల్లో 138 మందికి పైగా విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వీరందరికీ రాబోయే వారం రోజుల్లో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మరింత గుర్తింపు లభించడంతో పాటు ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లు చేసిన కృషి సమాజానికి తెలియజేసే అవకాశం ఉంటుందని అన్నారు. వచ్చే ఏడాది సన్మానించే విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని కలెక్టర్ సహా ఉన్నతాధికారులను ప్రభుత్వ విప్ సూచించారు. ప్రతి హైస్కూల్ పరిధిలో మెరుగైన మార్కులు సాధించిన విద్యార్థుల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఇంటర్ చదివే దశలో కొంతమంది విద్యార్థులు చెడు అలవాట్లకు గురయ్యే అవకాశమున్నందున అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గత ఏడాదితో పోల్చితే ప్రస్తుత విద్యాసంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో పెద్దపల్లి జిల్లా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. పదవ తరగతిలో మంచి ఫలితాలు వచ్చాయని అక్కడితో సంతృప్తి చెందకుండా, ఇంటర్మీడియట్‌లో తమ ఆసక్తికి అనుగుణమైన కోర్సుల్లో చేరి మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ విద్యార్థులు ఇతరులకు స్ఫూర్తిగా నిలిచేలా ఎదగాలని ఆకాంక్షించారు. పెద్దపల్లి జిల్లాలోని అనేక ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన గణనీయంగా మెరుగుపడిందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష 10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులను సన్మానిస్తూ, వారికి రూ. 10 వేల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## 25-26 సంవత్సరము 90% హాజరు అయినా టీచర్ల కు కలెక్టర్ ప్రశంస.



**వేములవాడ,మే,17:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణం లోని న్యూ అర్బన్ కాలని లోని పాఠశాల 2025- 26 లో రాష్ట్ర స్థాయిలో 90% పైగా హాజరు నమోదు సాధిశీచిన వేములవాడ న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, రుద్రవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు మాధవీలత కు కలెక్టర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చే జిల్లా కలెక్టరెట్ ప్రశంస పత్రం అందజేశారు.

## మెడికల్ షాపుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- 20న దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్...
- జిల్లా అధ్యక్షులు మాదూరి వినోద్ కుమార్, కార్యదర్శి రాజేందర్...



**పెద్దపల్లి ప్రతినిధి మే 17 ప్రజా జ్యోతి:** తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ అఖిలభారత కెమిస్టులు, డ్రగ్గిస్టుల పిలుపుమేరకు ఆదివారం రోజున గోదావరిఖని లో బందు పోస్టర్ను ఆవిష్కరించడం జరిగిందని, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మాదూరి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ ల పరిష్కారానికై ఈనెల 20న దేశవ్యాప్త మెడికల్ షాపుల బందును నిర్వహిస్తున్నామని, దీనికి పెద్ద పల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ షాపులు బంధు నిర్వహించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్ మందుల అమ్మకాలు, నియంత్రణ లేకుండా ఆన్‌లైన్‌లో మందులు అమ్ముతున్నారనీ, డాక్టర్ చీటీ లేకుండా కూడా మందులు ఇస్తున్నారని, భారీ డిస్కౌంట్ల పేరిట కార్పొరేట్ కంపెనీలు, ఆన్‌లైన్ యాప్‌లు 30-70% డిస్కౌంట్లు ఇవ్వడం వల్ల చిన్న మెడికల్ షాపులు నష్టపోతున్నాయనీ, కల్తీ ఔషధాలు నకిలీ, నాసిరకం మందులను నియంత్రించాలని, డాక్టర్ చీటీ దుర్వినియోగం చేస్తూ ఆన్‌లైన్‌లో ఒకే చీటీని పదేపదే వాడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలు మెడికల్ షాప్ ల యజమానులు పాల్గొన్నారు.

## చెరువులో ఈతకు వెళ్లి మృతి.



**వేములవాడ ,మే,17: ప్రజాజ్యోతి.** చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన మల్యాల సృజన్18 సంవత్సరాల వ్యక్తి ఆదివారం ఊర చెరువులో ఈతకు వెళ్లి మృతి చెందాడు, సృజన వేములవాడలో ఇంటర్మీడియట్ చదివాడు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో పరీక్ష తప్పడంతో సప్లమెంటరీ పరీక్ష రాశాడు, ఆదివారం టెంట్ హౌస్ పని ఉందని ఇంటి నుంచి బయటకు వెళ్లిన సృజన్ గ్రామ సమీపంలో ఊర చెరువులో ఈత కోసం దూకడంతో ప్రొక్లైన్ గోతిలో పడి ఊపిరాడక మృతి చెందాడు కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నారు

# జాతీయ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో చరిత్ర సృష్టించిన కోరుట్ల సోదరులు




**కోరుట్ల, మే17 ప్రజాజ్యోతి** ఈ నెల మే 15 నుండి 17 వరకు జోగులాంబ గద్వాల జిల్లాలో జరిగిన 16,వ జాతీయ స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో కోరుట్లకు చెందిన సోదరులు ఎండి ఖాజా సుభానుద్దీన్, ఎండి ఖాజా అసిరుద్దీన్ లు కాంస్య పతకాలు సాధించి, జిల్లాకే కాకుండా తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచారు. ఎండి ఖాజా సుభానుద్దీన్ అండర్-68 కేజీల విభాగంలో, అతని సోదరుడు ఎండి ఖాజా అసిరుద్దీన్ అండర్-29 కేజీల విభాగంలో కాంస్య పతకాలు గెలుచుకొని కోరుట్ల ఖ్యాతిని జాతీయ స్థాయిలో రెపరెపలాడించారు. గతంలో ఈ జాతీయ ఛాంపియన్‌షిప్ డెహ్రాడూన్, జార్ఖండ్ లలో జరగగా, ఈసారి మన తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా వేదిక కావడం విశేషం. సొంత రాష్ట్రంలో జరిగిన పోటీల్లో ఒకే ఇంటి నుండి ఇద్దరు సోదరులు పతకాలు సాధించడం అరుదైన రికార్డు. విశేషమేమిటంటే, ఎండి ఖాజా సుభానుద్దీన్ గతంలో రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లోనూ కాంస్య పతకం సాధించి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయికి దూసుకెళ్లిన ఈ వరుస విజయాలతో కోరుట్ల ఖ్యాతిని దేశస్థాయిలో ఇనుమడింపజేస్తున్నాడు. ఈ సందర్భంగా స్థానిక అధికారులు మాట్లాడుతూ, "మన తెలంగాణలో జరిగిన జాతీయ ఛాంపియన్‌షిప్‌లో ఒకే కుటుంబం నుండి ఇద్దరు సోదరులు పతకాలు సాదింంచడం చరిత్ర అని కొనియాడారు. అండర్-68, అండర్-29 కేజీల విభాగాల్లో దేశంలోని అత్యుత్తమ క్రీడాకారులతో హోరాహోరీగా తలపడి పతకాలు గెలవడం మామూలు విషయం కాదని, ఈ సోదరుల విజయం మరెందరో గ్రామీణ ప్రాంత యువతకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. డెహ్రాడూన్, జార్ఖండ్ తర్వాత మన తెలంగాణలో జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో మన కోరుట్ల అన్నదమ్ములు ఇద్దరూ పతకాలు సాధించడం డబుల్ ధమాకా అని, ఇలాంటి యువ ప్రతిభకు అన్ని విధాలా ప్రోత్సాహం అందించడం మనందరి బాధ్యత అని, వీరి విజయం కోరుట్లలో క్రీడా సంస్కృతికి కొత్త ఊపునిస్తుందని వారు పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది

### -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్

**కోరుట్ల, మే 17 ప్రజాజ్యోతి** తెలంగాణలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం, తేమ పేరిట కోతలు, గన్నీ సంచుల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసి రైతులు నష్టపోతున్నారని విమర్శించారు. మొక్కజొన్నకు కేంద్రం రూ. 2,400 మద్దతు ధర ప్రకటించినా రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, తేమ నిబంధనలు సడలించాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తోందని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని సురభి నవీన్ కుమార్ హెచ్చరించారు.



# గడి స్థలాల్లో విఎల్టీల రద్దుకు 30 మంది కౌన్సిలర్ల సంతకాలు పూర్తి



**కోరుట్ల, మే17 ప్రజాజ్యోతి** పట్టణంలోని గడి స్థలాల్లో విఎల్టీల రద్దుకు 30 మంది కౌన్సిలర్ల సంతకాలు పూర్తి అయినట్లు ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ. పురాతన కోరుట్ల గడి స్థలాలు కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, అట్టి స్థలాల్లో నకిలీ దస్తావేజులతో అక్రమంగా వేసిన విఎల్టీలను రద్దు చేయవల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అఖిలపక్ష, ప్రజాసంఘాల నాయకులు చేపట్టిన నిరసన దీక్షలు, రాస్తారోకో, సంతకాల సేకరణలో సహకరించి, విఎల్టీలను రద్దు చేయాలని సంతకాలు చేసిన 30 మంది కౌన్సిలర్లకు కోరుట్ల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోజు 29,వ వార్డు కౌన్సిలర్ యాటం పద్మా కరుణాకర్, 04,వ వార్డు కౌన్సిలర్ తెడ్డు శ్రీజ విజయ్, 09,వ వార్డు కౌన్సిలర్ ఎడ్ల రమేష్ లు ముగ్గురు కౌన్సిలర్ లతో ముప్పై మార్క్ కు చేరుకుందని, ఇంకా ముగ్గురు కౌన్సిలర్లు సంతకాలు చేస్తే కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్ ల సంఖ్య 33 మంది మొత్తం పూర్తవుతుందని తెలిపారు. గడి బురుజుల స్థలాల్లో వేసిన విఎల్టీలను ప్రత్యేక కౌన్సిల్ సమావేశం ద్వారా రద్దు చేయాలని, ఆ స్థలాల్లో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అక్కడ మార్కెట్ యార్డు, పార్కు, మైసమ్మ దేవాలయం నిర్మాణంతో పాటు కోనేరును, బురుజులను అభివృద్ధి చేసి కోరుట్ల ప్రజలు ఆకాంక్షలను నేరవేర్చాలని అధికారులను, ప్రజా ప్రతినిధులను పేట భాస్కర్ కోరారు. ఈ సంతకాల సేకరణలో అఖిలపక్ష ప్రజా సంఘాల నాయకులు చెన్న విశ్వనాథం, ఎండి ముజాహిద్, చింత భూమేశ్వర్, తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు, సుతారి రాములు, షాహెద్ మహ్మద్ షేక్, కుంచెం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# హిందువులంతా ఏకం కావాలి..హిందూ శక్తి చాటాలి

### – ఆధ్యాత్మిక,సామాజిక చైతన్యానికి సమ్మేళన వేదిక.



.**ధర్మారం,మే17(ప్రజాజ్యోతి ):** "హిందువులంతా ఏకం కావాలి.. హిందూ శక్తి చాటాలి" అనే నినాదంతో హిందూ సమ్మేళ నం ,ఆధ్యాత్మిక, సామాజిక చైతన్యానికి వేదికగా మారాయి. పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో ఆదివారం సాయంత్రం హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు, యువత,హిందూ సంఘాల ప్రతినిధులు భారీగా హాజరయ్యారు. మొదటగా భక్తుల అందరితో కలిసి గోపూజ కార్యక్రమం నిర్వహించారు. పత్తిపాక హనుమాన్ భక్త బృందం హనుమాన్ చాలీసా పారాయణం చేస్తు భక్తులకు వినిపించారు .అనంతరం శ్రీశ్రీశ్రీ సనకాసనంద స్వామీజీ భారత మాతకు పూలమాల వేసి,జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సమ్మేళన వేదికపై సనకాసనంద స్వామీజీ హిందూ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ...ఇటీవలి కాలంలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ అవసరం పెరుగుతున్న నేపథ్యంలో హిందూ సమ్మేళనం నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. సమాజంలో ఐక్యత,ధర్మ పరిరక్షణ,యువతలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడం ప్రధాన లక్ష్యాలు అని పేర్కొన్నారు. స్వామీజీ హిందూ ధర్మ గొప్పతనం, సంస్కృతి పరిరక్షణ,భక్తి మార్గం గురించి ఉపన్యాసం చేసారు. స్వామీజీ సందేశాలు యువతలో నైతిక విలువలు పెంపొందించడంలో దోహదపడతాయని భక్తులు భావిస్తున్నారు .కార్యక్రమంలో భజన లు,ధార్మిక ప్రసంగాలు, హిందూ ఐక్యతపై చర్చలు, ప్రత్యేక పూజా కార్య్రకమాలు నిర్వహించారు. హిందూ సమ్మేళనం కేవలం ఒక సమావేశం మాత్రమే కాకుండా, సమాజంలో ధార్మిక చైతన్యం, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ఒక ఉద్యమంగా నిలవాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. యువత ధర్మం పట్ల అవగాహన పెంపొందించుకొని సమాజ సేవలో ముందుకు రావాలన్నారు. ఈ సమ్మేళన ంలో ప్రధాన వాక్త తూర్పాటి. చంద్రశేఖర్,వాక్త తారాబాయి,హనుమాన్ సేన వ్యవస్థాపకులు పల్లెర్ల. శేఖర్,నూతి మల్లయ్య,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మందపల్లి. గంగరాజు,సర్పంచ్ మందాల. శ్రావణి హరీష్, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# వేములవాడ రూరల్మండలం కాంగ్రెస్ అధ్యక్షులుగా సోయినేని కరుణాకర్ నియామకం



**వేములవాడ, వేం,17: ప్రజాజ్యోతి.** వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సోయినేని కరుణాకర్ నియామకం కావడం పార్టీ శ్రేణుల్లో ఆనందాన్ని నింపింది. గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తూ సీనియర్ నాయకుడిగా ఎదిగిన ఆయనకు ఈ బాధ్యతలు రావడం విశేషంగా భావిస్తున్నారు. ఎదురుగ ట్ల సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం కలిగిన సోయినేని కరుణాకర్ ప్రజా సమస్యలపై మంచి అవగాహనతో పాటు అన్ని వర్గాల ప్రజలతో సన్నిహితంగా ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారు. ఈ నియామకంపై రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కి సోయినేని కరుణాకర్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.